RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 243 | బుధవారం, ఫిబ్రవరి 11 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
- మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా




**హైదరాబాద్,ఫిబ్రవరి 10 :** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు

మిగతా2లో...

## వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 :** వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం మిగతా2లో...

## అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ

నిధుల విడుదల కోసం నిర్మలా సీతారామన్‌తో భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 :** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టా బడ్జెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్ షాను సీఎం కోరినట్లు సమాచారం. దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర మిగతా2లో...

## అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

- చోద్యం చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
- బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది
- మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 10 :** కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపో తున్నదని.. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చోని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నదని హరీష్ రావు ప్రశ్నించారు.


మిగతా2లో...

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

- నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే...
- సొమ్ములు మావి... గొప్పలు మీవా.?
- ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు
- అది తెలంగాణ ప్రజల సొమ్ము
- తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు...
- కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం



**హైదరాబాద్,ఫిబ్రవరి 10** కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూ రుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ. 90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. మిగతా2లో...



## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

- నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు మిగతా2లో...



## నేటి నుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

- అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష
- 14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి

**అమరావతి,ఫిబ్రవరి 10 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి మిగతా2లో...

## అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ


- మన వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం
- వస్త్ర పరిశ్రకు కూడా కోలుకోలేని నష్టం
- ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 :** భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పం దాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్- అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శిం చడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమే నని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. మిగతా2లో...

## పిఎంజిఎస్‌వై నిధుల మంజూరుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి

- సిఎస్ కె. రామకృష్ణా రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి 10 :** ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నాలుగవ దశలో భాగంగా రాష్ట్రంలో రోడ్ కనెక్టివిటి లేని 227 ఆవాసాల్లో 642 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో పీ.ఎం.జి.ఎస్.వై 4 వ దశ పనుల మంజూరుకై పంపే ప్రతిపాదనలపై రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ లతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, పీ.ఎం.జి.ఎస్.వై లో భాగంగా ఇప్పటి వరకు మూడు దశలలో రాష్ట్రానికి మంజూరైన రహదారులు, వంతెనల నిర్మాణ పనులను పూర్తి చేశామని, ఈ పథకం నాలుగవ దశ క్రింద రాష్ట్రంలో పక్కా రహదారులు లేని 227 ఆవాసాలల్లో 642.23 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అయితే, వీటిలో, 34 పనులకు మిగతా2లో...



## వేములవాడ శివరాత్రి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 10:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి మహా శివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు. కలసి ఆహ్వాన పత్రిక అందచేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2026' ఆహ్వానం అందజేసారు. ఈ రెండు ప్రాంతాల్లో శివరాత్రి ఉత్సవాలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల వీటికి హాజరు కావాలని మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ కోరారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు. పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024–25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాల వారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్ధేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

(మొదటి పేజీ తరువాయి)

28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది. వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్‌సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్‌సీ రిటైర్ అయ్యారు. ఈఎన్‌సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు. లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్‌సీ పోస్టు నింపలేదు. వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది. బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు. వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు. బీజేపీ, కాంగ్రెస్ ఉద్దేశ్య పూర్వక నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. తక్షణమే స్పందించి ఏపీ నీళ్ల తరలింపును అడ్డుకోవాలని, క్యారీ ఫార్వర్డ్ విధానంలో పైనున్న శ్రీశైలంలో నీటిని ఆపి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందో ళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయా బీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకం దారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటి సారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది. ఈ ఒప్పందంలో అదనపు ఉత్పత్తులు అంటే.. అర్థం ఇదే. ఈ విషయం మనకు తెలుసు. ఫిబ్రవరి 9న కొత్తగా విడుదల చేసిన వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో 'పల్స్' అనే పదాన్ని సైలెంట్‌గా జోడించింది. అయితే ఫిబ్రవరి 6, 2026న జారీ చేసిన భారత్ ? అమెరికా సంయుక్త ప్రకటనలో ఇవి లేవు. మరోవైపు బంగ్లాదేశ్ అమెరికా పత్తి దిగు మతులకి సున్నా శాతమే పన్నులు విధించ గా.. భార త్ 18 శాతం పన్నులు విధించడాన్ని ఖర్గే విమర్శి ంచారు. 18 శాతం పన్నులు విధించడాన్న పెద్ద విజయంగా మోడీ చెప్పుకుంటోందని ఖర్గే ఆరోపించారు. అమెరికా భారత రైతుల కంటే బంగ్లాదేశ్‌ను ప్రోత్సహించి.. తన సొంత లాభాలను కాపాడుకుంది. తిరుపూర్, సూరత్‌వంటి వస్త్ర కేంద్రాలు 18 శాతం పన్నుల పరిధిలోకి రావడంతో భారతీయ వస్త్ర రంగానికి డబుల్ దెబ్బ తగిలింది. జాతీయ ప్రయోజ నాలను, ఎగుమతి ఇంజిన్‌ను త్యాగం చేసే ప్రజా సంబంధాల ద్రోహమాఅని ఖర్గే ఎక్స్‌లో ప్రభుత్వాన్ని విమర్శించారు.

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరుగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకా నున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికాను న్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల



సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గు ర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజిపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# నేటి నుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక, ఈ నెల 14వ తేదీన 2026–27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి)

సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్–చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# అమరావతికి చట్టబద్ధతపై అమిత్‌షాతో చర్చ

(మొదటి పేజీ తరువాయి)

హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

# మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత

- ఎన్నికల సంఘం విచారణ జరపాలి
- రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10 మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు. ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లూ.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండి పడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లా డలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

# పిఎంజివై నిధుల మంజూరుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి

(మొదటి పేజీ తరువాయి)

గాను 148 కిలోమీటర్లకు అటవీ శాఖ అనుమతులు పొందాల్సి ఉందని, ఈ మార్గాల్లో బ్రిడ్జిల నిర్మాణ పనులకు సంబంధించి మరో వారం రోజుల్లో డీపీఆర్ లను పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



**రంగారెడ్డి జిల్లా: ఫిబ్రవరి ,10 (హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్)** కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న "కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు--2026" కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి ఆలయ కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ గారు, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి గారు, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ గారు ముఖ్యమంత్రి గారిని కలుసుకుని ఆహ్వాన పత్రాన్ని సమర్పించారు. అలాగే, ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి గారికి శివుని ఆశీర్వచనాలను అందజేశారు. కీసరగుట్టలో నిర్వహించనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల పాల్గొనడంతో ఘనంగా జరగనున్నాయని ఆలయ వర్గాలు తెలిపారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**రంగారెడ్డి జిల్లా :ఫిబ్రవరి 10, (హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్)**తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతకు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల ద్వారా గట్టి సమాధానం చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇవాళ్టితో ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 9 మున్సిపాలిటీల ఓటర్లను ఉద్దేశించి ఆయన విజ్ఞప్తి చేశారు. పురపాలికల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. మరో మూడు సంవత్సరాలు, అనంతరం ఐదు సంవత్సరాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి కుమ్మక్కు రాజకీయాలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి పురపాలికలను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో రంగారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో వెనకబాటుకు గురైందని విమర్శించారు. చేతిగుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో స్మశాన వాటిక గోడ నిర్మాణ పనుల ప్రారంభం

**- సమగ్ర అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి తోనే సాధ్యం ఉక్కుల అశోక్.**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ చింతపల్లి గ్రామం, సమగ్ర అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తోనే సాధ్యమవుతుందని, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక అధ్యక్షుడు ఉక్కుల అశోక్ కొనియాడారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదిభట్ల సర్కిల్ కొంగర కలన్ 54 వ డివిజన్ చింతపల్లిగూడ గ్రామంలో ఎమ్మెల్యే సహకారముతో 50లక్షల రూపాయల విలువ మేరకు శశ్మాన వాటిక ప్రహరీ గోడ, హైమాస్ట్ లైట్ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్, ఆదిభట్ల సర్కిల్ వర్క్ ఇన్స్పెక్టర్ జాన్సన్, చింత పల్లిగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జోగు నర్సింహ, సీనియర్ నాయకులు శేరి రమేష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న తమ్ముడికి కొండంత అండగా నిలిచే ధైర్యం మన మల్లన్న

**- రాజకీయాల్లో నాయకులు వేలమంది ఉండవచ్చు. కానీ కార్యకర్త ప్రాణానికి విలువనిచ్చి, ఆదుకునే గుణం ఒక్క తీన్మార్ మల్లన్నకే సొంతం.**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-** జనగామ జిల్లా నాయకులు మంద దిలీప్అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దిలీప్ ని పరామర్శించిన మల్లన్న వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు మల్లన్న. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్, క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, యూత్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్, సుదర్శన్ గౌడ్, రవీందర్, దేవేందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ కాసోజు బ్రహ్మాచారి, అడ్డగుట్ట మహేష్, కలకోట బాబు, బోడ రమేష్, అడ్డగుట్ట శ్రీనివాస్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# పట్నం పరిసర ప్రాంతాల ప్రజలకు వరంగా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి

**- పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-** ఎలక్షన్స్ ప్రచారం ముగిసినావెంటనే ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారం రూపురేకలు మారుస్తా అనీ ఇచ్చిన మాట కి కట్టుబడి మన పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనుల పర్యవేక్షణ లో భాగంగా ఇబ్రహీంపట్నం ప్రజల ఆరోగ్య భద్రతకు కీలకంగా మారనున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్వయంగా పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనం నాణ్యత, వసతులు, వార్డులు, అత్యవసర విభాగం, ప్రసూతి కేంద్రం, ల్యాబ్ సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించిన ఎమ్మెల్యే, "ఇది సాధారణ భవనం కాదు... ఇబ్రహీంపట్నం ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే ఆసుపత్రి" అని స్పష్టం చేశారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని, అవస రమైతే అదనపు నిధులు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, ఇంజినీర్లకు కఠినంగా ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి పూర్తయితే ఇబ్రహీంపట్నం, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో నగరానికి వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. ప్రజల ఆరోగ్య సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే రంగారెడ్డి తీసుకుంటున్న చర్యలను స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, శేఖర్ మామ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 12న హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

**- ఉద్యమకారులతో కలసి గోడ పత్రికను అవిష్కరించిన**
**- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి.**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-** ఈనెల 12న హైదరాబాదులో జరగబోయే తెలంగాణ ఆత్మగౌరవ సభ ఉద్దేశించి గోడపత్రికను సోమవారం ఆవిష్కరించిన మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు దూసకంటి రవి,మునవాత్ ఠాకూర్,ఊరెడి ప్రకాశ్ ముదిరాజ్,కే గొవర్ధన్ చారి,సలెకుల శ్రీశైలం యాదావ్,మాడ్గుల సాయిరాం,తడకల పరమేశ్,ఉండల్ల బాబురావుతో కలసి కప్పాటి పాండురంగా రెడ్డి గోడ పత్రికను ఆవిస్కరించారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి, అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటిచెప్పేందుకు తెలంగాణ ఉద్యమ సంఘాలతో కలసి తెలంగాణ జాగృతి సన్నద్ధమైంది. ఈ నెల 12వ తేదీ (గురువారం) ఉదయం 10 గంటలకు హైదరాబాద్, బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో "ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ"ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.?ఈ సందర్భంగా ఆయన ఉద్యమకారుల గొప్పతనాన్ని, సభ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఉద్యమకారుడే తెలంగాణకు అసలైన అస్థిత్వం తెలంగాణ గడ్డపై నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలు, అమరవీరుల బలిదానాలు ఉన్నాయి. లాఠీ దెబ్బలకు వెరవక, జైలు శిక్షలకు భయపడక, ప్రాణాలకు తెగించి స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ప్రతి ఒక్కరూ ఈ మట్టి బిడ్డలే. ఆనాడు ఉద్యమంలో చూపిన అదే ధైర్యాన్ని, నేడు మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంలోనూ చూపాల్సిన సమయం ఆసన్నమైంది.?తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను, ఉద్యమకారులకు జార్కాండ్ లాంటి రాష్ట్రలలో కల్పిస్తున్న రాయితీలను ఉద్యమ లక్ష్

# భవన నిర్మాణం శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-** 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం హయత్ నగర్ పాత గ్రామంలోని జాంబవంత్ యువజన సంఘం (తోట్ల బస్తీ)లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యంతో పాత గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజలు తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్‌గా బాధ్యతలు అప్పగించిన తర్వాత పాత గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం కృషి చేశానన్నారు. పాత గ్రామంలోని వివిధ వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రజక భవనం, జవహర్లాల్ నెహ్రూ సీనియర్ సిటిజన్ భవనం, అభ్యుదయ యువజన సంఘం(అనుమాగల్), జాంబవంత్ యువజన సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించడం, అలాగే హయత్ నగర్ పాత గ్రామంలో ఎన్నడూ లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులను మెరుగుపరిచామని తెలిపారు. ఈరోజుతో తన కార్పొరేటర్ పదవీకాలం ముగియనున్నప్పటికీ, ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని, ఈ కమ్యూనిటీ హాల్ భవనం స్థానిక ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే కేంద్రంగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బస్తీ వాసులు, కొంగరి నరసింహ, ఎర్ర నాగరాజ్, నర్సింగ్ రావు, అడివయ్య, యాదగిరి, బాలకృష్ణ, వెంకటేష్, నరేందర్, సావిత్రి, అనసూయ, శోభమ్మ, యాదమ్మ, బాలకృష్ణ, బిజెపి నాయకులు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డులు తగ్గిస్తే ఊరుకునేది లేదు

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్.**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-** తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ చానళ్ళపై జరుగుతున్న ప్రభుత్వ కక్షపూరిత, వివక్ష చర్యలకు నిరసనగా అనేక మంది కేబుల్ చానల్ జర్నలిస్టులు మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్)ను ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. మీడియా అక్రెడిటేషన్ల జీవో 252 ను సవరించి కేబుల్ చానల్ జర్నలిస్టులకు పాత పద్దతిలో అక్రెడిటేషన్ కార్డులివ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీగా బయలుదేరి కమీషనర్ కార్యాలయంలోకి దూసుకెళుతున్న జర్నలిస్టులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జర్నలిస్టులు ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించారు. దాదాపు రెండు గంటల పాటు నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కేబుల్ చానళ్ళ ఆపరేటర్స్, జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ చానల్ వ్యవస్థ గ్రామీణ,పట్టణ ప్రాంతాలకు విస్తరించి, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమాభివృద్ధి పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో తమ వంతు కృషి చేస్తున్నాయని, అన్ని జిల్లాల్లో కేబుల్ ఛానల్ జర్నలిస్టులు నిరంతరంగా పనిచేస్తున్నారని అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా విసిపి,వీసిఆర్ ఉన్న కాలం నుండి నేటిదాకా గ్రామీణ ప్రాంతాల నుండి, పట్టణాల దాకా కేబుల్ ద్వారా వార్తా ప్రసారాలను అందిస్తూ ముందుకు సాగుతున్నారని, శాటిలైట్ చానల్స్ లేనప్పుడే స్థానిక వార్తల సమాహారాన్ని

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఫిబ్రవరి12న దేశవ్యాప్త సమ్మెలో మత్స్య కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలి

**- కరపత్రం విడుదల చేసిన రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా పిలుపు.**

**- అధ్యక్షురాలు సాళ్ళ లలిత, ప్రధాన కార్యదర్శి తడబోయిన కృష్ణ మూర్తి.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:- కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ ఐ సిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం, సహకార రంగాన్ని నిర్వీర్యం చేసే ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక ప్రజా రైతు వ్యవసాయ కూలీ మత్స్యకార వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు, ప్రజా సంఘాల పిలుపులో భాగంగా 2026 ఫిబ్రవరి 12న



జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున మత్స్యకారులు, మత్స్య కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందని ఈరోజు వనస్థలిపురం రైతు బజార్ చేపల మార్కెట్ వద్ద మత్స్యకార్మికులతో కలిసి .టిఎంకెఎం కేవీఎస్. రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా కరపత్రాలు విడుదల చేసి పిలుపునిచ్చారు. అయిన మాట్లాడుతూ.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని తద్వారా దేశంలో పెట్టుబడుదారులు పారిశ్రామికవ ేత్తలు దేశీయ, విదేశీ కార్పొరేట్లు తమ దోపిడీ ఎదేచ్ఛగా చేసుకునే విధంగా వేల కోట్లు లాభాలు పోగేసుకోవడానికి మార్గం సుగమం చేస్తుంది. 40కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపోయేలా గత 79 సంవత్సరాలుగా కార్మికులు, శ్రామికులు పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చింది, ఎ.

# గడ్డిఅన్నారం డివిజన్‌లో రూ. 3 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన -- కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి






హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్:దిల్సుఖ్నగర్ ప్రతినిధి, దాచేపల్లి రవి
గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో జీహెచ్ఎంసీ నిధులతో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులలో భాగంగా శారదానగర్, శ్రీకోదండరామ నగర్, త్యాగరాజ నగర్, పటేల్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, శ్రీకృష్ణ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, మైత్రి నగర్ ప్రాంతాలను పరస్పరం అనుసంధానిస్తూ నిర్మించబడనున్న నూతన సీసీ రోడ్ల పనులకు ఈరోజు ఉదయం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ శ్రీ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు హాజరై శంకుస్థాపన చేసి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన, దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా కాలనీలలో రవాణా సౌలభ్యం మెరుగుపడటమే కాకుండా వర్షాకాలంలో నీటి నిల్వలు, బురద సమస్యలు కూడా పూర్తిగా నివారించబడతాయని పేర్కొన్నారు.డివిజన్‌లో ప్రతి కాలనీ సమాన అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు జీహెచ్ఎంసీ సహకారంతో దశలవారీగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మరిన్ని పనులు కూడా త్వరలో ప్రారంభించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.స్థానిక ప్రజలు కార్పొరేటర్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా తమకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసి పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన డివిజన్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కార్పొరేటర్ శ్రీ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, శారదానగర్, శ్రీకోదండరామ నగర్, త్యాగరాజ నగర్, పటేల్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, శ్రీకృష్ణ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, మైత్రి నగర్ కాలనీ వాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**- సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్,కలెక్టర్ నారాయణ రెడ్డి**





హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి
రంగారెడ్డి జిల్లా 11-02-2026 బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,చిన్నపాటి పొరపాట్లకు కూడా అవకాశం లేకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మరియు ఎన్నికల సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్ సూచించారు.మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు మయంక్ మిట్టల్,కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ అధికారులకు అందజేస్తున్న ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మయంక్ మిట్టల్ మాట్లాడుతూ పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది చెక్‌లిస్ట్ ప్రకారం ఎన్నికల సామగ్రిని పూర్తిగా పరిశీలించిన తరువాతనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలుదేరాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించిన ఓటర్లకు సాయంత్రం 5.00 గంటల తరువాత కూడా ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చెక్‌లిస్ట్ ఆధారంగా సామగ్రి అందిందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి,సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అంకితభావంతో పని చేయాలని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.రీపోలింగ్ అవసరం రాకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని, ఓటింగ్ సమయంలో గోప్యతను కాపాడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల సామగ్రి,బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సులను పరిశీలించి,బ్యాలెట్ పత్రాలను జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని సూచించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తరువాత ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని ఆదేశించారు.అలాగే పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలని తెలిపారు.ఈ సందర్భంగా శేరిగూడలోని మండల పరిషత్,జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు.మహేశ్వరం డీసీపీ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బి.యన్ రెడ్డి నగర్ డివిజన్లో 812.05 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**- స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి.**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా పలు కాలనీలలో ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.సచివాలయ నగర్ మరియు ఎన్జీవోఎస్ కాలనీ లో 693.25 లక్షల రూపాయలతో ఉమెన్స్ థీమ్ పార్క్ అభివృద్ధి. ఎన్జీవోఎస్ కాలనీ లో 72.30 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన. రంగారెడ్డి కాలనీలో 46.50 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నామని, డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని. త్వరలోనే పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమయాజులు, పంపన వెంకటేశ్వర్లు, సాంబశివరావు, కూర్మారావ్, వర్ధిని, బసవయ్య మరియు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు,



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ స్వరాన్ని అణచే ప్రయత్నమా? ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ నిరసన

**- రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి**

**- మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్,గొల్లూరు రాజు వెంకటేష్**




హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి
రాహుల్ గాంధీ స్వరాన్ని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ,కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసాన్ని ముట్టడించే కార్యక్రమం నిర్వహించారు.దేశ ప్రజల సమస్యలపై యువజన కాంగ్రెస్ నాయకులు భారతదేశ గొంతుకగా నిలిచి అడుగడుగున ప్రశ్నలు లేవనెత్తుతున్నప్పటికీ,పార్లమెంటులోనూ ప్రజల మధ్యనూ సూటిగా సమాధానం ఇవ్వలేకపోతున్న భాజాపా ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు సుభాన్ యాదవ్,కందుకూరు--మహేశ్వరం మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్,గొల్లూరు రాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యమ్మగూడలో గ్రామ సభ నిర్వహణ - - సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ




హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి మాణిక్యమ్మగూడ గ్రామంలో ఫిబ్రవరి 10, 2026న ఉదయం 10.00 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించబడింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న సర్పంచ్,వాటిని త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు,తాగునీటి సరఫరా,విద్యుత్ సమస్యలు,గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరాలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని సర్పంచ్ సూచించారు.ఈ గ్రామ సభలో సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ కార్యదర్శి,పీఏసీఎస్ వైస్ చైర్మన్,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,నాయకులు,మహిళలు,యువజన సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామ సభను విజయవంతం చేశారు.

# జెల్లెల్ల పుష్పమ్మ కుటుంబానికి అండగా ఉంటాం సిరిగిరిపురం సర్పంచ్ కృష్ణవేణి శీను



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామానికి చెందిన జెల్లెల్ల పుష్పమ్మ అనారోగ్య కారణంతో స్వర్గస్తులయ్యారు గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది అనంతరం ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి సీనుతో పాటు ఉపసర్పంచ్ నాగరాణి మహేష్ వార్డు సభ్యులు సత్యనారాయణ చారి కాసుల ప్రేమలత రవి ఆవజంగమ్మ బండ స్వప్న నరసింహ గండికోట బాబు చిట్టే పార్వతాలు గండికోట ఈదయ్య తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఫర్టిలైజర్ షాప్ లు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
.జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మద్దిరాల మండలం లో ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసారు. జిల్లా లో రైతులకు యూరియా కొరత లేదని సరిపడా యూరియాఅందుబాటులో ఉంది అని చెప్పారు. అవసరాని బట్టి ప్రతి మండలానికి యూరియా పంపించడంజరుగుతుంది.

.రైతులుఆందోళనచెందకుండా అవసరమైనప్పుడే యూరియా ని బుక్ చేసుకోవాలి అనితెలియ జేసారు.సొసైటీ మరియు డీలర్ పాయింట్స్ లో వాలంటీర్లు మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఎ ఓ, ఏఈ ఓ యూరియా బుకింగ్ గురించి అవగాహనా కలిపిస్తారు. రైతులు అందరు మండల పరిధిలో ఎక్కడైనా యూరియా ని యప్ ద్వారా బుక్ చేసుకొని 24 గంటల్లో తీసుకోవాల్సిందిగా తెలియజేసారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ఈనెల 12న జరగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి.

**- ప్రజా సంఘాల నాయకులు.**



**నరసరావుపేట/ ఫిబ్రవరి-10**కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెలలో 12వ తేదీన దేశ వ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయ వంతం చేయాలని స్థానిక మహాత్మ గాంధీ పార్క్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని అన్ని సామాజిక వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడియం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు నల్లపాటి రామారావు, పిడియం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోటా నాయక్, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శీను నాయక్, ఏఐవైఎఫ్ నాయకులు బి .రాంబాబు నాయక్ ,ఆర్ శివుడు నాయక్, తదితరులు పాల్గొని 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, అసంఘటిత కార్మికులు, అంగన్వాడీలు, ఉద్యోగ, ఉపాధి రంగాలలో పనిచేస్తున్న రావాలని పిలుపునిచ్చారు.

# బడంగ్‌పేట్‌లో శివాజీ శక్తి శోభాయాత్రకు పిలుపు -- సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యమవ్వాలని నేతల పిలుపు





**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
బడంగ్‌పేట్ సర్కిల్ ఛత్రపతి శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హైందవ సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు రేసు నరసింహ రెడ్డి నాయకత్వంలో జేఎన్ఆర్ఎం కాలనీలో హిందూ బంధువులకు పవిత్ర ఆహ్వాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నడికుడ యాదగిరి,నిమ్మల రవికాంత్ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైందవ సనాతన ధర్మ పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. అన్యాయానికి ఎదురు నిలబడటం,ధర్మం కోసం పోరాడటం ప్రతి హిందువు కర్తవ్యమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ త్యాగాలు ,ధర్మ యుద్ధం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ఎదురొడ్డి నిలవాలంటే జాతి,వర్గ,ప్రాంత భేదాలు పక్కనపెట్టి హిందువులు ఐక్యంగా నిలవాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం నిలిచేంతవరకు భారతదేశం నిలుస్తుందని, ధర్మాన్ని కాపాడితే ధర్మమే మనల్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం కర్మంఘాట్ హనుమాన్ ఆలయం నుంచి బడంగ్‌పేట్ బటేల్ గుట్ట వరకు హైందవ సనాతన ధర్మ పరిరక్షణ సంకల్పంతో భారీ ఎత్తున శివాజీ శక్తి శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది కేవలం శోభాయాత్ర మాత్రమే కాకుండా హిందూ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి,రావుల మల్లేష్,ఎడ్ల శ్రీశైలం,తీగల సురేందర్ రెడ్డి,రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,ప్రవీణ్ గౌడ్,అంజి యాదవ్, రామానంద్ ప్రసాద్,ప్రవీణ్ శ్రీరాములు, లక్ష్మి, విజయ సింగ్ రాజు,రాంసింగ్,మోహన్ చారి, సాయి వినోద్ చారి,శివ దర్శన్,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య సవాళు రాజకీయ పార్టీల పాత్ర

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరున్న భారతదేశం,2014 తర్వాత నరేంద్ర మోదీ నాయకత్వంలో మిశ్రమ పాలన వ్యవస్థగా మారుతున్నట్లు వివిధ అంతర్జాతీయ నివేదికలు సూచిస్తున్నాయి. ఫ్రీడమ్ హౌస్ 2025 నివేదిక ప్రకారం.. భారతదేశం దేశంలో ప్రజాస్వామ్యం,స్వేచ్ఛలు గణనీయంగా తగ్గిపోయి,పూర్తి స్వేచ్ఛ దేశం నుండి "పాక్షిక స్వేచ్ఛ స్థాయికి చేరుకొని,ప్రపంచ దేశాల్లో మనదేశం స్కోరు 63/100 కు పడిపోయింది. వెరైటీ ఆఫ్ డెమొక్రసీ (వి-డెమ్) ఇన్‌స్టిట్యూట్ 2025 రిపోర్ట్‌లో భారతదేశాన్ని 'ఎలక్టోరల్ ఆటొక్రసీ'గా వర్గీకరించింది. అనగా ఎన్నికల ద్వారా నడిచే అధికారవాదం లేదా ఎన్నికలతో మాస్క్ చేసిన డిక్టేటర్‌షిప్ అని అర్థం. దీని వల్ల ప్రపంచంలో ప్రజాస్వామ్యం తగ్గిపోతూ అధికారవాదం వైపు మారుతున్న 45 దేశాలలో ఒకటిగా గుర్తించబడింది. ఈ మార్పులు ఫార్మల్ సంస్థలను రద్దు చేయకుండా,అన్‌ఫార్మల్ నార్మ్స్ ద్వారా ప్రజాస్వామ్య ఎరోషన్‌కు దారి తీస్తున్నాయని,సివిల్ లిబర్టీలు తగ్గుతూ,ఎగ్జిక్యూటివ్ చెక్స్ బలహీనపడుతున్నాయనివిశ్లేషకులు అంటున్నారు. ఈ సందర్భంలో జాతీయ మరియు ప్రాంతీయ పార్టీల పాత్ర కీలకమవుతుంది. అయితే రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో సహాయపడుతున్నాయా లేదా ప్రజాస్వామ్య క్షీణతకు సహకరిస్తున్నాయా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్య క్షీణతకు వెలుగు చూస్తున్న సంఘటనలు సాక్ష్యాలుగా ఆందోళన కలిగిస్తున్నాయి. 2010లో సివిల్ లిబర్టీల స్కోరు 42/60 ఉండగా, 2023 నాటికి అది 33/60కి పడిపోయింది. సెడిషన్ కేసులు 2010-2021 మధ్య 28% పెరిగాయి,2014 తర్వాత 96% పెరిగాయి. ఉపా అరెస్టులు 2015-2019 మధ్య 72% పెరిగాయి. మీడియా స్వేచ్ఛ ర్యాంకు 2023లో 161/180కి పడిపోయింది. మైనారిటీలపై హింస 2014 తర్వాత 97% పెరిగిందని,పార్లమెంటరీ స్క్రూటినీ 71% నుండి 13%కి తగ్గిందని,ఇదంతా విపక్షాల హరాస్‌మెంట్,మీడియా ఇంటిమిడేషన్ ద్వారా జరుగుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఎకనామిస్ట్ డెమాక్రసీ ఇండెక్స్ ప్రకారం... భారతదేశం 'ఫ్లాడ్ డెమాక్రసీ'గా ఉందని,ఫ్రీడమ్ హౌస్ ఇండియాను' పార్ట్లీ ఫ్రీ'గా వర్గీకరించింది. వి-డెమ్ రిపోర్ట్‌లో భారతదేశం ఆటొక్రటైజేషన్ ప్రక్రియలో ఉందని,మీడియా స్వాతంత్ర్యం,సివిల్ సొసైటీపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. ఈ మార్పులు హిందూ నేషనలిజం, మైనారిటీలపై దాడులు మరియు విపక్షాల దమనంతో ముడిపడి ఉన్నాయి. జాతీయ పార్టీల పాత్ర బీజేపీ ఆధిపత్యం మరియు కాంగ్రెస్ బలహీనత జాతీయ స్థాయిలో ప్రభావం చూపుతున్నాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మోదీ నాయకత్వంలో హిందూ నేషనలిజం,ఆర్థిక సంస్కరణలు మరియు దృఢమైన విదేశాంగ విధానాలతో డామినేట్ చేస్తోంది. అయితే,ఇది ప్రజాస్వామ్య ఎరోషన్‌కు కారణమవుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. బీజేపీ ప్రభుత్వం కింద,సెడిషన్ చట్టాలు,ఉపా వంటివి విపక్షాలు, మీడియా,సివిల్ సొసైటీపై ఉపయోగించబడుతున్నాయి. మైనారిటీలపై దాడులు, మతపరమైన పోలరైజేషన్ పెరిగాయి. ఇది సెక్యులరిజం బలహీనపడటానికి దారి తీస్తుంది. మరోవైపు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) విపక్షంగా బలహీనపడింది. దాని ఆర్థిక సంస్కరణలు,సామాజిక న్యాయం ఎజెండా ఉన్నప్పటికీ, అంతర్గత విభేదాలు,డైనాస్టిక్ పాలిటిక్స్ కారణంగా ఇది ప్రభావవంతమైన చెక్‌గా మారలేదు. కాంగ్రెస్ బలపడితే, ప్రజాస్వామ్య సంస్కరణలకు మార్గం సుగమమవుతుంది. కానీ, ప్రస్తుతం ఇది బీజేపీ డామినెన్స్‌కు ప్రత్యామ్నాయంగా కనిపించడం లేదు.

ప్రాంతీయ పార్టీల పాత్ర ఫెడరలిజం మరియు ఓపోజిషన్ స్ట్రెంగ్త్ ప్రాంతీయ పార్టీలు భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అవి రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కాపాడుతూ,జాతీయ పార్టీల డామినెన్స్‌ను సవాలు చేస్తాయి. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్,ముందు టీఆర్ఎస్) రాష్ట్ర అభివృద్ధి, స్థానిక సమస్యలపై దృష్టి పెట్టి, జాతీయ స్థాయి సవాళ్ల నుండి రాష్ట్రాన్ని రక్షించింది. అయితే, ప్రాంతీయ పార్టీలు కూడా కుల, ప్రాంతీయ పోలరైజేషన్‌కు కారణమవుతున్నాయి. తమిళనాడులో డిఎంకే,ఆంధ్రప్రదేశ్‌లో వైస్సార్సీపీ, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ వంటివి రాష్ట్రాలలో బలమైన విపక్షంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య క్షీణతను తగ్గిస్తాయి. ప్రాంతీయ పార్టీలు కోలిషన్ గవర్నమెంట్స్‌లో కీలకమవుతున్నాయి. 1989 నుండి అవి జాతీయ రాజకీయాల్లో ప్రభావం చూపుతున్నాయి. అయితే, బీజేపీ డామినెన్స్ కింద, ప్రాంతీయ పార్టీలు కూడా హరాస్‌మెంట్ ఎదుర్కొంటున్నాయి,ఇది ఫెడరలిజాన్ని బలహీనపరుస్తుంది. తెలంగాణలో రాజకీయ స్థిరత్వం ముఖ్యం. జాతీయ సవాళ్లు రాష్ట్రాన్ని ప్రభావితం చేస్తాయి,కానీ, ప్రాంతీయ పార్టీలు గ్రాస్‌రూట్స్ మూవ్‌మెంట్స్ ద్వారా మార్పు తీసుకురావచ్చు. మార్పు కోసం మార్గాలు ప్రజలు మరియు పార్టీల బాధ్యత ప్రజాస్వామ్య ఎరోషన్ సామాజిక అసమానతలను పెంచుతుంది. ప్రభుత్వాలు దారిద్ర్య నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవలు మరియు సంస్కరణలపై దృష్టి పెట్టాలి. బలమైన విపక్షం(కాంగ్రెస్ లేదా ప్రాంతీయ పార్టీలు) మరియు గ్రాస్‌రూట్స్ మూవ్‌మెంట్స్ ద్వారా మార్పు సాధ్యం. ప్రజలు ఓటు హక్కును సరిగ్గా ఉపయోగించి,మంచి భవిష్యత్తును నిర్మించాలి. ఈ విషయాలను చట్టసభల్లో చర్చించి,మార్పు కోసం పోరాడాలి. లేకుంటే,భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అనే పేరు కోల్పోయే ప్రమాదం ఉంది. **- గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.**


# కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**- బి.దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**




**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి**
మహేశ్వర మండలం మంకాల పారిశ్రామిక ప్రాంతం లో అఖిల భారత సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 12న జయప్రదం చేయాలని కార్మికులతో ర్యాలీ,గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగాఫిబ్రవరి 12 న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను పిలుపునివ్వడం జరిగింది. దేశంలోని మోడీ సర్కార్ పెంచిన వర్గ దాడిలో కోడ్స్ కీలకమైనవి ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసింది. మూడు రైతుల నల్ల చట్టాన్ని దొడ్డి దారిలో మళ్లీ తెచ్చే పనిలో ఉంది. విత్తన చట్టం దానిలో ఒకటి. కష్టజీవులందరిపై కసిగా దాడి సాగుతుంది. మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 ఏండ్లు. ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటితమయ్యారు. పోరాడి కొన్ని చట్టాలు సాధించుకున్నారు. స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948) ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చింది. మన దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల వలన మన మన దేశంలో ఉన్న కార్మిక చట్టాలు బ్రిటిష్ వ్యతిరేకంగా భారతదేశంలో స్వతంత్రం వచ్చిన తర్వాత కొన్ని చట్టాలు పోరాట ఫలితంగానే వచ్చాయి ఈ చట్టాలని కాలరాయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం పన్నాగం పన్నింది. కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు కార్మికులను బానిసలుగా చేయాలని పూనుకుంది. మరోపక్క రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మంకల్ ఈ సిటీలలో కాంట్రాక్టీకరణ పేరుతో కనీసం కాంట్రాక్టర్లు మాస్టర్ రూల్ లను కూడా పాటించకుండా కార్మికుల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. దూరపు ప్రాంతాల నుంచి కార్మికులను తీసుకొచ్చి మూడు నెలల వరకు కూడా వేతనాలు కార్మికులకు చెల్లించకుండా ఈ చట్టాల పేరుతోటి కార్మిక శ్రమను దోచుకుంటూ పాతకాలంలో బానిసలు లాగా వెట్టి చాకిరి చేసుకుంటున్నారు. దీని స్వరూపమే నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గం అత్యధికమైన చైతన్యంతో కార్మిక హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాటానికి సన్నద్ధం కావాలని కాంట్రాక్టీకరణను వ్యతిరేకించాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రభుత్వం కాపాడాలని కార్మిక వర్గం కంకణం కట్టుకొని ఫిబ్రవరి 12 తారీకు అఖిలభారత సార్వత్రిక సమీన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు,వైట్ క్లిప్ జనరల్ సెక్రటరీ ఎన్ యాదగిరి కల్పన సుందరయ్య సాయి కిషోర్ సానియా తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ద్వారా యూరియా పంపిణీపై జిల్లా వ్యవసాయ అధికారిణి పరిశీలన






**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి** రంగారెడ్డి జిల్లాలో ఈ నెల ప్రారంభం నుంచి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారిణి డి.గీత మంగళవారం కందుకూర్ మండలంలోని పి.ఏ.సి.ఎస్ కందుకూర్ మరియు ప్రైవేట్ రిటైలర్స్ వద్ద యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డి.గీత మాట్లాడుతూ యాప్ ద్వారా రైతులు క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా,పడిగాపులు కాయాల్సిన పరిస్థితి తొలగిపోయిందన్నారు. రైతులు తమ పంట వివరాలను నమోదు చేసి,అవసరమైన యూరియా బస్తాలను యాప్ ద్వారా బుక్ చేసుకుంటే వారికి ప్రత్యేక ఐడీ నంబర్ అందుతుందని తెలిపారు. ఆ ఐడీ ఆధారంగా రైతులు 48 గంటల లోపు సంబంధిత ఎరువుల కేంద్రానికి వెళ్లి యూరియాను పొందవచ్చని చెప్పారు. ఈ విధానం ద్వారా రైతులకు పారదర్శకంగా ఎరువులు అందుతున్నాయని పేర్కొన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకోలేని రైతులు తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత డీలర్లు లేదా వాలంటీర్ల సహాయంతో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. కందుకూర్ మండలంలో ఇప్పటి వరకు 491 మంది రైతులు యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకున్నారని మండల వ్యవసాయ అధికారి వై.లావణ్య తెలిపారు. మండల వ్యవసాయ అధికారికందుకూర్ మండలం

# జోరుగా పూసిన మామిడి పూత

**- చిగురించిన రైతన్నల ఆశలు**



**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి )**
జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది మామిడి తోటల్లో విరివిగా పూత రావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి గత సంవత్సరాలతో పోలిస్తే వాతావరణం అనుకూలంగా ఉండటంతో మామిడి చెట్లను పూతతో కలకలని ఆడుతున్నాయి ముఖ్యంగా పల్లెల్లో పరిధిలోని తోటల్లో పుష్కలంగా పూత పూయడంతో మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు కాలం కలిసి వస్తే ఈసారి మామిడి పంటతో నష్టాల నుంచి గట్టెక్కవచ్చని రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు అయితే పూత దశలో వచ్చే పురుగులు, తెగుళ్లు అకాల వర్షాలు తమకు ప్రధాన ఆందోళనంగా ఉన్నాయని పేర్కొంటున్నారు. గతంలో పూత బాగా వచ్చిన తుది దశలో నష్టం చవి చూసిన అనుభవం ఉన్నందున ఈసారి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు కూడా తోటల పరిశీలన చేపట్టి రైతులకు అవసరమైన సలహాలు మందులు వినియోగంపై చూసినట్లు ఇస్తున్నారు ఉతదశలో సరైన తీసుకుంటే మంచి దిగుబడి సాధ్యమని అధికారులు స్పష్టం చేస్తున్నారు మొత్తానికి ఈ ఏడాది మామిడి పూత రైతులకు కొత్త ఆశలు నింపుతుంది ప్రకృతి కరుణిస్తే మామిడి పాటతో రైతన్న ముఖంలో చిరునవ్వు చినుకుందనే ఆశతో గ్రామాలు సందడిగా మారాయి

## మహదేవప్పది ముమ్మాటికి హత్య అంటున్న గ్రామస్తులు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఫిబ్రవరి 10:-**
మక్తల్ బిజెపి 6వ వార్డు అభ్యర్థి ఎరుకల మహాదేవప్పది ముమ్మాటికీ హత్యే. గిరిజన హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్యాన్ని చంపేసిన ఈ దారుణాన్ని తెలంగాణ ఎప్పటికీ క్షమించదు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో, ఏం చేసినా చెల్లుతుందనే మదంతో.. తన ప్రాంత అభివృద్ధి కోసం ముందడుగు వేసిన ఒక గిరిజన బిడ్డ ప్రాణాలు తీశారు. మహాదేవప్పది కుటుంబానికి పలకరించి కుటుంబానికి అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే.. తెలంగాణ ప్రజలు చూస్తూ సహించరు అని రాంచందర్ రావు అన్నారు.

